
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి
శనివారం 24 జనవరి 2026 6 పేజీలు





## మున్సిపల్ ఎన్నికల్లో ఎన్నికల
# అధికారుల పాత్ర కీలకం

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించడ౦లో ఎన్నికల అధికారుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నియమించబడిన రిటర్నింగ్ అధికారులు ఆర్వో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు ఏఆర్వోస్ ఎస్ ఎస్ టి ఎఫ్ ఎస్ టి అధికారులకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. నోటిఫికేషన్ జారీ అయిన దశ నుంచి ఫలితాల ప్రకటన వరకు ఎన్నికల నిర్వహణకు పూర్తి బాధ్యత రిటర్నింగ్ అధికారులదేనని కలెక్టర్ స్పష్టం చేశారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను పకడ్బందీగా అమలు చేయడంలో ఎస్ ఎస్ టి ఎఫ్ ఎస్ టి వి వీటి బృందాల బాధ్యత కీలకమని తెలిపారు. కామారెడ్డి జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలు కామారెడ్డి, బిచ్కుంద, ఎల్లారెడ్డి, బాన్సువాడకు చెందిన అధికారులకు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ శిక్షణలో మాస్టర్ ట్రైనర్లు తాడ్వాయి శ్రీనివాస్, నర్సింహులు, వెంకట్ లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల విధివిధానాలపై అవగాహన కల్పిం చారు.ఓట్ల లెక్కింపు ప్రక్రియ (తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ చట్టం ప్రకారం) పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులు / ఈవీఎంలను స్ట్రాంగ్ రూంలో భద్రపరు స్తారు.ఎన్నికల అధికారి ఆర్వో ఆధ్వర్యంలో లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేస్తారు. అభ్యర్థులు లేదా వారి లెక్కింపు (మిగతా 2లో)




## ప్రజలతో మమేకమై
# సేవలు అందించాలి

### - డీజీపీ శివదర్ రెడ్డీ

**సూర్య మాక్లూర్**



శాంతిభద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీసులు దేశానికే ఆదర్శంగా నిలుస్తు న్నారని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పర్యటనలో భాగంగా ఆయన నూతనంగా నిర్మించిన నిజామాబాద్ గ్రామీణ (రూరల్) పోలీస్ స్టేషన్,మాక్లూర్ పోలీస్ స్టేషన్ భవనాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి,షబ్బీర్ అలీ,ఎమ్మెల్యేలు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి,భూపతి రెడ్డి,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తదితర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. అధునాతన సౌకర్యాల తో పోలీస్ స్టేషన్లు నూతన భవనాలను పరిశీలించిన డీజీపీ, సిబ్బందికి పలు సూచనలు చేశారు. బాధితులు పోలీస్ స్టేషన్ కు వచ్చినప్పుడు వారికి స్నేహపూర్వక వాతావరణం కల్పిం చాలని, ఫిర్యాదులపై తక్షణమే స్పందిం చాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ల ఆధునీకరణ ద్వారా నేర నియంత్రణలో మరింత వేగం పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం నగరంలోని బైపాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో డీజీపీ, అతిథులు పాల్గొని వాహనదారులకు ఉచిత హెల్మెట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. “ద్విచక్ర వాహన దారులు విధిగా హెల్మెట్ ధరించాలి. ప్రాణరక్షణ కోసం ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత” అని పిలుపు నిచ్చారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీని డీజీపీ జెండా ఊపి ప్రారంభిం చారు.ఈ ర్యాలీలో పోలీసు (మిగతా 2లో)

## అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకే
# “మన ఇసుక వాహనం” ఆన్లైన్ విధానం

### - రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ భవేష్ మిశ్రా వెల్లడి

**సూర్య నిజామాబాద్,జిల్లా ప్రతినిధి** 2లో



## హరి హర క్షేత్రంలో శ్రీ వేంకటేశ్వర స్వామివారి
# కళ్యాణోత్సవంలో పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**సూర్య ఇందూర్**

వసంతపంచమి సందర్భంగా భక్తులకు, ప్రజలకు సరస్వతి దేవి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షిస్తూ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు.డిచ్‌పల్లి మండలం బర్ధిపూర్ గ్రామంలోని శ్రీ హరి హర క్షేత్రంలో కొనసాగుతున్న శ్రీ వేంకటేశ్వర స్వామివారి కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి పాలొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి కోసం ఎంఎల్ఏ నిధుల నుంచి రూ.5 లక్షలు(మిగతా 2లో)

## మారుతున్న కాలానికి అనుగుణంగా
# నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలి

### - ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ
### - యువతకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడి

**సూర్య నిజామాబాద్,జిల్లా ప్రతినిధి**

మారుతున్న కాలానికి అనుగుణంగా నైపుణ్యాలను మెరుగుపర్చుకుంటే ఉన్నత అవకాశాలు దక్కుతాయని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు పి.సుదర్శన్ రెడ్డి, మహమ్మద్ షబ్బీర్ అలీ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్)లోని ప్రధాన సమావేశ మందిరంలో శుక్రవారం ఇంజనీరింగ్ విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ ఇనీషియేటివ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఔత్సాహిక ఇంజినీరింగ్ విద్యార్థులను ఎంపిక చేసి, వారికి నిష్ణాతులైన వారిచే నైపుణ్యాభివృద్ధి శిక్షణను అందించడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపర్చాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి చొరవతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ సలహాదారులతో పాటు కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ మాట్లాడుతూ, వేగంగా విస్తరిస్తున్న (మిగతా 2లో)



# మున్సిపల్ ఎన్నికల్లో ఎన్నికల అధికారుల పాత్ర కీలకం

**(మొదటి పేజీ తరువాయి)**

ఏజెంట్ల సమక్షంలో ఓట్ల లెక్కింపు ప్రారంభ మవుతుంది.ముందుగా పోస్టల్ బ్యాలెట్లను (ఉండినచో) లెక్కిస్తారు.అనంతరం బ్యాలెట్ పేపర్లు/ఈవీఎంల ఓట్ల లెక్కింపు జరుగుతుంది. చెల్లుబాటు అయ్యే ఓట్లు, చెల్లని ఓట్లు వేరు చేసి నమోదు చేస్తారు.ప్రతి రౌండ్ ముగింపులో ఫలితాలను ఏజెంట్లకు తెలియజేస్తారు. లెక్కింపు షీట్లను జాగ్రత్తగా నింపి ధృవీకరిస్తారు.అత్యధిక ఓట్లు పొందిన అభ్యర్థిని విజేతగా గుర్తిస్తారు. ఆర? అధికారికంగా ఫలితాన్నిప్రకటించి రిటర్నింగ్ సర్టిఫికెట్ జారీ చేస్తారు.మున్సిపల్ ఎన్నికల్లో చెల్లని ఓట్లు నిర్ణయించే విధానం ఒకటికంటే ఎక్కువ గుర్తులు వేస్తే ఆ ఓటు చెల్లదు.ప్రిసైడింగ్ ఆఫీసర్ అధికారిక ముద్ర లేకపోతే ఓటు చెల్లదు.బ్యాలెట్ పేపర్?పై ఓటరు పేరు, సంతకం లేదా గుర్తింపు వ్రాసినట్లయితే ఓటు చెల్లదు.ఓటరు ఉద్దేశం స్పష్టంగా తెలియని అస్పష్టమైన ముద్ర ఉంటే చెల్లదు.తప్పు స్థానంలో ముద్ర వేస్తే ఓటు చెల్లదు.చింపబడిన లేదా తీవ్రంగా దెబ్బతిన్న బ్యాలెట్ పేపర్ చెల్లదు.ఒకే చిహ్నంపై రెండు సార్లు లేదా వేర్వేరు చోట్ల ముద్రలు ఉంటే చెల్లదు.తుది నిర్ణయం ఆర్వో /కౌంటింగ్ సూపర్వై జర్ ఎన్నికల నిబంధనల ప్రకారం సుకుంటారు. ఏజెంట్ల అభ్యంతరాలు ఉంటే వాటిని నమోదు చేసి నిర్ణయం ప్రకటిస్తారు. సంక్షిప్తంగా: ఓటరు ఉద్దేశం స్పష్టంగా, ఎన్నికల నియమాలకు అనుగుణంగా ఉన్నప్పుడే ఓటు చెల్లుతుంది. మున్సిపల్ వార్డ్ మెంబర్ ఎన్నికల వ్యయాలు -- ముఖ్య నిబంధనలుప్రతి వార్డ్ మెంబర్ అభ్యర్థికిగరిష్ట వ్యయ పరిమితిని రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్ణయిస్తుంది.నామినేషన్ దాఖలు చేసిన తేదీ నుంచి ఫలితాల ప్రకటన వరకు చేసిన ఖర్చులన్నీ వ్యయంగా పరిగణిస్తారు.ప్రచారం, సభలు, బ్యానర్లు, పోస్టర్లు, వాహనాలు, మైక్?లు తదితర ఖర్చులు వ్యయాల్లో చేరతాయి.అభ్యర్థి స్వయంగా చేసిన ఖర్చులతో పాటు ఇతరులు చేసిన ఖర్చులు కూడా లెక్కలోకి వస్తాయి.ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా ఎన్నికల వ్యయాల రిజిస్టర్ నిర్వహించాలి. ఆర్వో నిర్దేశించిన తేదీల్లో ఖర్చుల వివరాలను సమర్పించాలి.వ్యయాల పర్యవేక్షణకు ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఎక్స్?పెండిచర్ ఆబ్జర్వర్లు ఉంటారు.నిర్ణయించిన పరిమితిని మించి ఖర్చు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటారు.వ్యయాల ఖాతాలు సమర్పించకపోతే లేదా తప్పుడు వివరాలు ఇస్తే అనర్హతకు అవకాశం ఉంటుంది.ఎన్నికల నియమ నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ శిక్షణ లో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహాన్, విద్యాశాఖ అధికారి రాజు, మున్సిపల్ కమిషనర్ రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# మారుతున్న కాలానికి అనుగుణంగా నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలి

**(మొదటి పేజీ తరువాయి)**

ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ, నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని పిలుపు నిచ్చారు.? కేవలం డిగ్రీలు ఉంటే సరిపోదని, పరిశ్రమల అవసరాలకు ఉపయోగ పడేలా సాంకేతిక నైపుణ్యం పెంపొందించు కున్నప్పుడే యువతకు మంచి ఉద్యోగ అవకా శాలు లభిస్తాయని సూచించారు. స్కిల్ డెవల ్మెంట్ ద్వారా విద్యార్థులు కేవలం స్థానికంగానే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత అభ్యున్నతికి పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగానే సాంకేతిక విద్యాభివృద్ధికి ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఐ.టి.ఐలకు అనుసంధానంగా మార్కెట్ డిమాండ్ తో కూడిన ఆధునిక కోర్సులను ప్రవేశపెడుతూ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ప్రారంభించిందని గుర్తు చేశారు. గతంలో ఐటిఐ, పాలిటెక్నిక్ విద్యార్థులకు సరైన ప్రోత్సాహం ఉండేది కాదని, కానీ ఇప్పుడు మన ప్రభుత్వం వారి కోసం ప్రత్యేకంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎూ×) వంటి ఆధునిక కోర్సులను ప్రవేశపెట్టిందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.?ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు కూడా హై-టెక్ నైపుణ్యాలు అందాలన్నదే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ప్రైవేట్, ప్రభుత్వ రంగాల్లో తక్షణమే ఉపాధి లభించేలా ప్రణాళికలు చేపడుతూ తగు చర్యలు తీసుకున్నామని తెలిపారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించుకుని దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని సూచించారు. తాను కూడా బీ.టెక్ చేశానని, అయితే సివిల్ సర్వీసెస్ ను లక్ష్యంగా ఎంచుకుని ప్రణాళికాబద్ధంగా కృషి చేసి ఐ.ఏ.ఎస్ అయ్యానని అన్నారు. యువత తల్చుకుంటే ఏదైనా సాధించవచ్చని, కృషి, పట్టుదల, అంకితభావం, క్రమశిక్షణ అవసరం అని కలెక్టర్ ఉద్బోధించారు. విద్యార్థులు అనునిత్యం కొత్తకొత్త అంశాలను నేర్చుకోవడానికి ఆసక్తి చూపాలని, ఏ.ఐ కోర్సులకు మంచి డిమాండ్ ఉందని గుర్తు చేశారు. ఆధునిక సాంకేతిక నైపుణ్యం కలిగి ఉండి, సరికొత్త ఆలోచనలతో సృజనాత్మకతను చాటితే ఎంతో ఉన్నత స్థాయికి చేరవచ్చని, ఇందుకు ఉబర్, జోమాటో సంస్థలే నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నుడా చైర్మన్ కేశ వేణు, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, కాకతీయ, క్షత్రియ, విజయ రూరల్ ఇంజినీరింగ్ కళాశాలల నిర్వాహకులు రజనీకాంత్, అల్జాపూర్ శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకే “మన ఇసుక వాహనం” ఆన్లైన్ విధానం

**సూర్య నిజామాబాద్,జిల్లా ప్రతినిధి:**

ఇసుక అక్రమ రవాణాకు కళ్ళెం వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం “మన ఇసుక వాహనం” ఆన్లైన్ విధానాన్ని అమలులోకి తెస్తోందని రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ భవేష్ మిశ్రా వెల్లడించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం అన్ని మండలాల తహసిల్దార్లు, ఎంపీడీఓలు, మైనింగ్, హౌసింగ్ తదితర శాఖ లు, ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. మన ఇసుక వాహనం ఆన్లైన్ విధానం అమలు విధానం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ, రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద కొత్తగూడెం, ఖమ్మం, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలలో మన ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేయాలని సంక ల్పించిందన్నారు. కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలలో ఈ విధానాన్ని గురువారం ప్రవేశ పెట్టామని, నిజామాబాద్ జిల్లాలో నేడు (శుక్రవారం), కరీంనగర్ లో రేపు (శనివారం) ప్రవేశ పెట్టనున్నామని తెలిపారు. మ్యానువల్ విధానానికి స్వస్తి పలుకుతూ పూర్తిగా ఆన్లైన్ ద్వారా ఇసుక రవాణా జరిగేలా మన ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని అమలు చేయడం జరుగుతోందన్నారు. దీనివల్ల ఇసుక అక్రమ రవాణాకు ఆస్కారం ఉండదని, ఇసుక అవసరం ఉన్న ఇందిరమ్మ లబ్దిదారులు, నిర్మాణ పనులు చేపడుతున్న ఇతరులు మొబైల్ లో మన ఇసుక వాహనం యాప్ ను డౌన్ లోడ్ చేసుకుని అవసరం అయిన మేరకు ఇసుక నిల్వల కోసం ఆన్లైన్ పద్ధతిలో బుకింగ్ చేసుకోవచ్చని సూచించారు. స్మార్ట్ ఫోన్ అందుబాటులో లేని వారు గ్రామ పంచాయతీ కార్యదర్శిని సంప్రదిం చి, ఇసుక బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ విధానం ద్వారా ఇసుక బుకింగ్ చేసుకున్న వారికి పూర్తి పారదర్శకంగా ఇసుకను అందించడం జరుగుతుందని, ఇసుక పక్కదారి పట్టడం వంట వి జరుగవని అన్నారు. అంతేకాకుండా ప్రభు త్వానికి నిర్ణీత రూపంలో ఆదాయం కూడా సక్రమంగా చేకూరుతుందని భవేష్ మిశ్రా తెలిపారు. గత ఏడాది రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ ద్వారా ప్రభుత్వానికి రూ. 738 కోట్ల ఆదాయం సమకూరగా, ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి రూ. వేయి కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నామని అన్నారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరు మన ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ విధానం అమలులో చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు. రెవెన్యూ, పంచాయతి రాజ్, పోలీస్, ట్రాన్స్ పోర్ట్ శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని అన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, మన ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ విధానం అమలు కోసం నిజామాబాద్ జిల్లాను పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసినం దున సంబంధిత శాఖల అధికారులు ఈ విధానం విజయవంతంగా అమలయ్యేలా అంకితభావంతో కృషి చేయాలని, జిల్లాకు మంచి పేరు తేవాలని హితవు పలికారు. తాము అధికారులను ఇబ్బంది పెట్టబోమని, అదే సమయంలో అక్రమాలకు తావిచ్చే అధికారులను ఎంతమాత్రం ఉపేక్షించ బోమని కలెక్టర్ కరాఖండీగా తేల్చి చెప్పారు. జిల్లాలో ఎక్కడైనా ఇసుక అక్రమ రవాణా జరిగితే సంబంధిత అధికారులను బాధ్యులుగా పరిగణి స్తూ కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. తహసిల్దార్లు కార్యస్థానాలలో ఉంటూ పకడ్బం దీగా విధులు నిర్వర్తించాలని ఆదేశిం చారు. ఈ మేరకు గట్టి పర్యవేక్షణ జరపాలని సబ్ కలెక్టర్లు, ఆర్డీఓకు సూచించారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియా, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, మైనింగ్ ఏ.డీ సంజయ్ కుమార్, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, నివర్తి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలతో మమేకమై సేవలు అందించాలి

**(మొదటి పేజీ తరువాయి)**

ఉన్నతాధికారులు, సిబ్బంది,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హెల్మెట్లు ధరించి పాల్గొని,ప్రజల్లో చైతన్యం నింపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,సీపీ సాయిచైతన్య,ఇతర విభాగాల అధికారులు,పోలీస్ అధికారులు,సర్పంచులు,తదితరులు పాల్గొన్నారు.

## హరి హర క్షేత్రంలో శ్రీ వేంకటేశ్వర స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**(మొదటి పేజీ తరువాయి)**

కేటాయించినట్లు తెలిపారు. ఆలయం పనులు వేగంగా పూర్తి చేసేందుకు అవసరమైతే మరిన్ని నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. తరువాత జక్రానపల్లి మండలం పద్కల్ గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా జరిగిన కళ్యాణోత్సవ ంలో పాల్గొన్న ఎమ్మెల్యే, గ్రామంలో డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని, కళ్యాణ మండపం నిర్మాణానికి కృషి చేస్తామని, ఆలయ పవర్ ట్రాన్స్?ఫర్ సమస్య త్వరగా పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు.శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ సర్పంచ్ స్వప్న పురుషోత్తమ్ గెలుపుకు అభినందనలు తెలిపారు. వచ్చే జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను విజయవంతం చేయాలని కోరారు.తదుపరి జక్రానపల్లి మండ లం నారాయణపేట గ్రామంలో జరుగుతున్న బ్రహ్మోత్స వాల్లో భాగంగా జరిగిన శ్రీవారి కళ్యాణోత్సవంలో కూడా ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ కార్య క్రమాల్లో ఏఎంసీ చైర్మన్ ముప్పు గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, డీసీసీ అధ్యక్షులు భాస్కరరెడ్డి, మాజీ ఐసిడీఎంఎస్ చైర్మన్ సాయిరెడ్డి, బర్దిపూర్ సర్పంచ్ భాస్కర్, ధర్మారం సర్పంచ్ వాసు బాబు, పద్కల్ సర్పంచ్ స్వప్న పురుషోత్తమ్, మునిపల్లి సర్పంచ్ సాయిరెడ్డి, నారాయణపేట సర్పంచ్ ముత్యంరెడ్డి, డిచిపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షులు గంగాధర్, జక్రానపల్లి కాంగ్రెస్ అధ్యక్షులు చిన్నరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, శాఖ అధ్యక్షులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేడే ఉద్యోగ మేళా.

**సూర్య మోపాల్**

నిరుద్యోగులకు ప్రయివేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఈ రోజు 24న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి మధుసూదన్ రావు తెలిపారు. ఇంటర్, డిగ్రీ పూర్తి చేసిన వారు అర్యులని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు శనివారం ఉదయం 10.30 గంటలకు శివాజీనగర్ ఉపాధి కల్పన కార్యాలయానికి హాజరు కావాలన్నారు.అభ్యర్థులు బయోడేటా, ఆధార్, ధ్రువపత్రాల నకళ్ళు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో వెంట తీసుకరావాలని తెలిపారు.

## జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా రవాణా శాఖ కార్యాలయంలో ప్రతిజ్ఞ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రవాణా శాఖ కార్యాలయంలో ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రవాణా శాఖ ఇన్చార్జి అధికారి జంగిటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరి హక్కు అని దానిని మనము సద్వినియోగం చేసుకొని కల్పించిన హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన ప్రతిజ్ఞ చేసిన ఓటర్లందరినీ కోరారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారితోపాటు కార్యాలయానికి వచ్చిన ప్రజలు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక వేదికను ఏర్పాటు చేయించిన ఉపాధ్యాయురాలు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలుగా బోధిస్తున్న పురం మంగ పురం శ్రీలత లు రెండు లక్షల రూపాయల తన సొంత నిధులతో నిర్మించిన సాంస్కృతిక వేదికను శుక్రవారం సర్పంచ్ సాయ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయురాలు మంగ తన తండ్రి పురం నారాయణరావు జ్ఞాపకార్థం సాంస్కృతిక వేదిక నిర్మించడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ ఆమెను ఆదర్శంగా తీసుకొని ఆయా పాఠశాలలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా వనరుల అధికారి రాజగంగారెడ్డి, ఉప సర్పంచ్ చైతన్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసూన దేవి, మాజీ సింగిల్ విండో సొసైటీ చైర్మన్ బాలగోని రాజా గౌడ్, గ్రామ పాలక వర్గ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అపారమైన దేశభక్తి, ధైర్యం, త్యాగ భావనకు ప్రతీక నేతాజీ సుభాష్ చంద్రబోస్

**- నేటి యువతకు స్ఫూర్తిదాయకం నేతాజీ**

**- రక్తదాతలను అభినందించిన రైల్వే ఎస్పై సాధు లింబాద్రి,ఐవి ఎఫ్ సేవాదళ్ చైర్మన్ డాక్టర్**

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో నేతాజీ యువజన సంఘం బ్రాహ్మణపల్లి వారి సహకారంతో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన కామారెడ్డి రైల్వే ఎస్పై సాధు లింబాద్రి, ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు మాట్లాడుతూ భారత స్వాతంత్ర పోరాటంలో చిర స్థాయిలో నిలిచిపోయిన వ్యక్తి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని,నాకు రక్తాన్ని ఇవ్వండి దేశానికి స్వాతంత్రాన్ని ఇస్తాను అనే నినాదంతో యువతలో దేశభక్తి భావననునింపి భారత



స్వతంత్ర పోరాటంలో లక్షలాది మంది యువతను భాగస్వాములుగా చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. నేటి యువత ఆయన స్ఫూర్తిని తీసుకొని సమాజ హితం కోసం,దేశ అభివృద్ధి కోసం ముందుకు రావాలని సూచించారు రక్తదానం చేసిన రక్త దాతలకు ప్రశంస పత్రాలను,హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు వారి సహకారంతో బ్యాగులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు మేనేజర్ సామల ప్రకాష్, నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు మూసుకు నాగరాజు రెడ్డి,ఉపాధ్యక్షులు,గడ్డం సతీష్ రెడ్డి, కార్యదర్శులు ఆకిటి కపిల్ రెడ్డి, ఆకిటి అనుదీప్ రెడ్డి,కోశాధికారి మూసుకు పవన్ రెడ్డి సలహాదారులు అకిటి మల్లారెడ్డి మూసుకు చిరంజీవి రెడ్డి,ఎలుమల గంగారెడ్డి,అకిటి సుమన్ రెడ్డి, సభ్యులు పాల్గొనడం జరిగింది.

## అట్టహాసంగా సరస్వతి శిశు మందిర్ పునః ప్రారంభం

**సూర్య- బిక్కనూర్**




మండల కేంద్రంలో ఉన్న సరస్వతి శిశు మందిర్ ను శుక్రవారం వసంత పంచమి సందర్భంగా పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో యజ్ఞ కార్యక్రమాలు, చిన్నారులతో అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విద్యావేత్త హరీశ్మరణ్ రెడ్డి మాట్లాడుతూ ఒకప్పుడు సరస్వతి శిశు మందిరంలో ఉన్నత వర్గాల వారు మాత్రమే చదివేవారని, క్రమశిక్షణ, దేశభక్తి, సాంప్రదాయ విద్యను ప్రోత్సహించే సరస్వతి శిశు మందిర్ లో ఇంగ్లీష్ మీడియంను ప్రవేశపెట్టి ప్రారంభించడం అభినందనీయమన్నారు. సరస్వతి శిశు మందిర్ అభివృద్ధి కోసం మండలంలోని అన్ని వర్గాల రాజకీయ నాయకులు, మేధావులు, న్యాయవాదులు కలిసికట్టుగా శిశు మందిర్ ను అభివృద్ధి చేయడం అభినందనీయమన్నారు. రానున్న రోజులలో సరస్వతీ శిశు మందిర్ ఆదర్శ పాఠశాలగా నిల్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు నంద రమేష్, గజ్జల బిక్షపతి, తునికి వేణు, తాటిపాముల లింబాద్రి, దుంపల మోహన్ రెడ్డి, అందే మహేందర్ రెడ్డి, రాజబాబు గౌడ్, సందుగారి రవీందర్ రెడ్డి పాఠశాల కమిటీ సభ్యులు, చిన్నారులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## వేల్పూర్ మండలంలో సీఎం కప్ పోటీలు

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలంలో గ్రామస్థాయిలో సీఎం కప్ క్రీడలు కొనసాగుతున్నాయని అలాగే మండలంలోని ఈనెల 28 నుండి 31 వరకు క్రీడలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వేల్పూర్ స్టేడియంలో పోటీలను నిర్వహించడం జరుగుతుందని వాలీబాల్ కబడ్డీ కోకో మరియు ఇతర ఆటలను అందరు పాల్గొనాలని తెలిపారు. క్రీడాకారులు తమ పేర్లు సంబంధిత గ్రామపంచాయతీలో నమోదు చేసుకొని రిజిస్టర్ చేసుకున్న క్రీడాకారులకు మాత్రమే ఆడడానికి అవకాశం ఉంటుందని అన్నారు ఇట్టి విషయంను ప్రజాప్రతినిధులు అధికారులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులు గ్రామంలోని క్రీడాకారులకు సహకరించవలెనని తెలిపారు.

## ఘనంగా రుక్మిణి విఠలేశ్వర కళ్యాణం

**సూర్య,బీర్కూర్**



తెలంగాణ పండరిపూర్ గా భావించే బైరాపూర్ విఠలేశ్వర మందిరంలో రుక్మిణి విఠలేశ్వర కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త ద్రోణవల్లి సతీష్, లక్ష్మి దంపతులు సమక్షంలో కళ్యాణాన్ని నిర్వహించి మహా అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. మాజీ జెడ్పిటిసి ద్రోణవల్లి సతీష్ మాట్లాడుతూ బైరాపూర్ విఠలేశ్వర మందిరం తెలంగాణలోనే అత్యంత ప్రసిద్ధిగా చెందుతుందని, రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో సందర్శిస్తున్నారని ప్రతి సంవత్సరం ఇక్కడి నుండి మహారాష్ట్రలోని పండరిపూర్ దేవస్థానానికి మహా పాదయాత్రగా వెళతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బైరాపూర్ గ్రామస్తులు, భక్తులు తదితరులు ఉన్నారు.

## రామన్నపేట గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం రామన్నపేట గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రంథాలయాన్ని నూతనంగా ఏర్పాటు చేశారు. గ్రంథాలయాన్ని గ్రామ సర్పంచ్ బేల్దారి నవీన్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రంథాలయానికి గ్రామస్తుడు అరుణ్ పుస్తకాలు అందజేసినందున వారికి సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మరికొంతమంది దాతలు వచ్చి పుస్తకాలు కావలసిన సామాగ్రి అందించినట్లయితే గ్రంథాలయం ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. గ్రామ యువకులు గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని పుస్తక పఠనం ద్వారా మానసిక వికాసాన్ని కొత్త కొత్త విషయాలపై అవగాహన మంచి మార్గం లో నడిచేందుకు ఎంతగానో బాటలు వేస్తుందని అన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో బాలకిషన్ ,హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శివాజీ, ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ నరేందర్, వార్డు సభ్యులు మహిళా సంఘాల వివోలు గ్రామ యువకులు గ్రామ ప్రజలు రిటైర్డ్ టీచర్లు పాల్గొన్నారు.

## " నకిలీ నోట్ల" కేసులో మరొకరిపై" పీడి యాక్ట్ " నమోదు

**సూర్య కామారెడ్డి టౌన్**




కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ నందు నమోదు అయినటువంటి నకిలీ నోట్ల కేసులో ఇప్పటివరకు మొత్తం 14 మంది వ్యక్తులను అరెస్టు చేసి జైలు కు పంపించడం జరిగింది, వారియందు 9 మందిపై పీడియాక్టు నమోదు చేసినారు. ఈరోజు జిల్లా ఎస్పీ శ్రీ రాజేష్ చంద్ర ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఏఎస్పి చైతన్య రెడ్డి గారి ఆధ్వర్యంలో పదో వ్యక్తి చత్రం ఆదిత్య మీద ఈరోజు కామారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ నరహరి మరియు కామారెడ్డి జిల్లా పిడిసెల్ ఇంచార్జ్ నర్సింలు నిజాంబాద్ జైలు యందు పీడీ యాక్ట్ కాపీలు అందజేసినారు.

## ప్రభుత్వ పాఠశాలలో సరస్వతి విగ్రహానికి షెడ్డు ఏర్పాటు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని కంచర్ల ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో ఉన్న శ్రీ సరస్వతి దేవి విగ్రహానికి నూతనంగా నిర్మించిన షెడ్ను వసంత పంచమిని పురస్కరించుకుని శుక్రవారం సృజన్ పంతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా తన సొంత నిధులతో షెడ్డు నిర్మాణాన్ని చేపట్టిన సృజన్ పంతులును గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెంటల నర్సాగౌడ్,తిరుపతి గౌడ్, మెజీషియాన్ సంతోష్. మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్. వార్డ్ నెంబర్ పోలు నరేందర్. పోలు శ్రీనివాస్. పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఘనంగా వసంత పంచమీ వేడుకలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలంలోని వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. గ్రామాల్లోని ఉన్న దేవి ఆలయాల్లో ఇట్టి వేడుకలను నిర్వహించారు. దేవి విగ్రహాలకు అభిషేక కార్యక్రమాల నిర్వహించి డోలో ఉత్సవాలు నిర్వహించారు. గ్రామాల్లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పురోహితులు అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించి పట్టు వస్త్రాలతో అమ్మవారి ఆలంకరించి ఘనంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయాల వద్ద కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు మహిళలు పెద్ద ఎత్తున హాజరై భక్తి శ్రద్ధలతో తమ మొక్కులను నెరవేర్చుకున్నారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమాలు గ్రామాభివృద్ధి కమిటీ ఆలయ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన మాతా శిశు సంరక్షణ వైద్యురాలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ హేమీమా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో ఓపి రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యులు సమయపాలన పాటించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంఓ అశ్విని, మండల వైద్యురాలు దివ్య,ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ల్యాబ్ టెక్నీషియన్ వనశ్రీ, ఫార్మసిస్ట్ స్వామి, ఆరోగ్య సూపర్వైజర్లు రాజమణి, సువర్ణ, హెల్త్ ఆఫీసర్ సతీష్, ఆస్పత్రి సిబ్బంది ఉన్నారు

## చైతన్య విద్యనికేతన్ పాఠశాలలో మండల ఆర్ట్ ప్రదర్శన

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో పట్టణానికి చెందిన వలిపిశెట్టి మనీషా అనే విద్యార్థిని గీసిన 50 కి పైగా మండల ఆర్ట్ చిత్రాలను పాఠశాలలో శుక్రవారం ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థిని మనిషా మాట్లాడుతూ తనకు చిన్ననాటి నుండి చిత్రాలను గీయడం అలవాటు చేసుకుని, ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఉపాధ్యాయుల శిక్షణలో చిత్రలేఖనం అలవా టు చేసుకున్నానని, ప్రతి విద్యార్థి చదువు తోపాటు తనలో ఉన్న నైపుణ్యాన్ని బయటకు తీయాలని ఆమె చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాం డెంట్ రేణుకుమార్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని మనీషాను పట్టణవాసులు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్ యాదవ్,సుదర్శనం, రాజయ్య, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

**సూర్య రెంజల్**



హిందూ ధర్మంలో వసంత పంచమికి చాలా ప్రాధాన్యత ఉంది. ఈ శక్తివంతమైనరోజున విద్యకు, వాక్కుకు, కళలకు అధిష్టాన దేవత, జ్ఞాన స్వరూపిణి అయిన సరస్వతీ అమ్మవారిని ప్రత్యేకంగా పూజిస్తారు. సకల విద్యాప్రదాయని, జ్ఞాన స్వరూపిణి అయిన సరస్వతీ అమ్మవారు మాఘ శుక్ల పంచమి నాడు ఆవిర్భవించిందని పురాణాలు చెబుతున్నాయి. శుక్రవారం రెంజల్ మండల కేంద్రంలోని సరస్వతి నగర్ కాలనీలో అమ్మవారికి ఉదయం నుండి అభిషేకాలు ఘనంగా పూజ కార్యక్రమాలను చేపట్టారు. ఈ పూజా కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతి లలిత హన్మశీడ్లు, ఉప సర్పంచ్ మానస రాకేష్ రెడ్డి పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం కాలనీవాసులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు, గ్రామస్తులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పై విద్యార్థులకు అవగాహన

**- రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2026ను పురస్కరించుకొని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా సదశివనగర్, బీబీపేట్ మరియు బీర్కూర్ మండలాల్లోని పలు పాఠశాలలో రహదారి భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు జడ్పీహెచ?స్ సదశివనగర్, జడ్పిహెచ?స్ బాలికలు బీబీపేట్, జడ్పిహెచస్ బీబీపేట్, జెడ్పిహెచస్ దమరంచ, జడ్పిహెచస్ బీర్కూర్ లో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు శ్రవణ్, ఇర్షాద్, శంకర్, రఫీ మరియు స్నిగ్ధ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి



రహదారి భద్రతపై అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. పాదచారులుగా నడిచే సమయంలో, బస్సులు మరియు ఇతర వాహనాల్లో ప్రయాణించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు సరళమైన భాషలో వివరించారు. అలాగే ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనే బాధ్యతాయుతమైన అలవాటు అలవర్చుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి సహాయం చేసే గుడ్ సమారిటన్‌లకు ప్రభుత్వం కల్పిస్తున్న చట్టపరమైన రక్షణలు ప్రోత్సాహకాల గురించి కూడా విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాల్లో సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యను తీర్చేందుకు బోరు వేయించిన సర్పంచ్

**సూర్య రెంజల్**



కాలనీలోని ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చేసేందుకై బోరు మోటర్ ను వేయించినట్లు సర్పంచ్ రెమ్మ భానుచందర్ తెలిపారు. శుక్రవారం రెంజల్ మండలంలోని కల్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని వార్డులో కాలనీ ప్రజలకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకై బోరు మోటర్ ను వేయించినట్లు సర్పంచ్ తెలిపారు. వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని బోరు మోటర్ ను వేయించినట్లు ఆయన తెలిపారు. గ్రామంలోని ప్రజలతో కలిసి వారి సమస్యలను పరిష్కరించేందుకై, గ్రామ అభివృద్ధి కొరకు కృషి చేయటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీకాంత్, వార్డు సభ్యులు శరత్, దినేష్, ఇందిర, పంచాయతీ కార్యదర్శి నవీన్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## అంగన్వాడి చిన్నారులకు అక్షరాభ్యాసం

**సూర్య రెంజల్**



వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకున అంగన్వాడి కేంద్రాల చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించినట్లు సర్పంచ్ తిరుపతి లలిత హన్మశీడ్లు, ఉప సర్పంచ్ చీలం మానస రాకేష్ రెడ్డిలు తెలిపారు. శుక్రవారం రెంజల్ మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలలో గల చిన్నారులకు సర్పంచ్ నేతృత్వంలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని వసంత పంచమి పర్వదినం సందర్భంగా చేపట్టారు. అంగన్వాడి కేంద్రల ద్వారా చిన్నారులకు, గర్భిణీ, బాలింతలకు పోషకాఆహార పదార్థాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు రజిత, సుజాత,రాజ్యలక్ష్మి, పద్మ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

**సూర్య నిజామాబాద్, జిల్లా ప్రతినిధి:**



ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైన ఓటు హక్కు ప్రాధా న్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు కావడంతో పాటు, ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపుని చ్చారు. 16వ జాతీయ ఓటరు దినోత్స వాన్ని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్ర మానికి అదనపు కలెక్టర్ అధ్యక్షత వహిం చగా, జిల్లా అధికారులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజ్, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనిధి క్రెడిట్ ప్లాన్ లో కామారెడ్డి జిల్లా ఫస్ట్

**- కలెక్టర్ ను అభినందించిన ఎండి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్,ని స్త్రీ నిధి మేనేజింగ్ డైరెక్టర్ విద్యాసాగర్ రెడ్డి పూల బొకేతో శుక్రవారం రోజున మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్త్రీ నిధి క్రెడిట్ ప్లాన్?లో రాష్ట్ర స్థాయిలో కామారెడ్డి జిల్లా మొదటి స్థానంలో నిలిచినందుకు గౌరవ జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా జిల్లాలో స్త్రీ నిధి నుంచి పెట్రోల్ బంక్ కు ఇతర ఇన్నోవేషన్ యాక్టివిటీస్ కూడాసెర్ఫ్ మెప్మ ద్వారా అనేక రకాల లోన్స్ ఇవ్వడానికి అవకాశం ఉంది అని తెలియజేయడం జరిగింది .ఈ సమావేశంలో డీఆర్?డీఓ సురేందర్ , జోనల్ మేనేజర్ టీవీ రవి కుమార్ స్త్రీ నిధి ఆర్?ఎం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన రెంజల్ పాలకవర్గ సభ్యులు

**సూర్య రెంజల్**



బిజెపి చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకై బిజెపిలో చేరినట్లు పాలకవర్గ సభ్యులు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భాజపా రాష్ట్ర నాయకులు వడ్డీ మోహన్ రెడ్డి సమక్షంలో రెంజల్ మండల కేంద్రానికి చెందిన పలువురు వార్డు సభ్యులు బిజెపిలో చేరినట్లు భాజపా నాయకుడు రాకేష్ రెడ్డి తెలిపారు. గ్రామ అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం నుండి అనేక సంక్షేమ పథకాలు మంజూరు చేస్తూ అభివృద్ధిలో ఎంపీ ధర్మపురి అరవింద్ గారి ప్రోత్సాహంతో గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకే బిజెపిలో చేరినట్లు పాలకవర్గ సభ్యులు తెలిపారు. బిజెపిలో చేరిన పాలకవర్గ సభ్యులు లలిత, పద్మ, రమ్య, శ్రీను, రాజు, సంతోష్ లతో యువకులు మనోజ్, సురేష్, బిజెపి మండల మాజీ అధ్యక్షులు సుక్కరాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## నూతన బోర్ ఏర్పాటు చేసిన సర్పంచ్

**సూర్య బాల్కొండ**



జలాల్పూర్ గ్రామంలో గౌరవ సర్పంచ్ గుండేటి మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ కాలనీలో నూతనంగా బోర్ వేయించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు మూగబోజన్న, కుంట శేఖర్ రాటం సాగర్ ,నాగేష్, గుండు రాజేందర్ సుద్దపల్లి గంగు ,ప్యా ట్ల గంగుబాయి ,ఉల్లంగ లక్ష్మి పంచాయతీ కార్యదర్శి దేవేందర్ గారు , కారోబార్ వేణుగోపాల్ , ప్రదీప్ మరియు గ్రామంలోని తదితరులు పాల్గొన్నారు.

## 5 లక్షల రూపాయల నిధుల మంజూరు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని మైనారిటీ స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణానికి ముత్యాల సునీల్ రెడ్డి 5 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గడ్డం నర్సారెడ్డి తెలిపారు. ఇట్టి ప్రహరీ గోడ నిర్మాణానికి అంజామాన్ కమిటీ సభ్యులతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గడ్డం నర్సారెడ్డి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. నిధులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రహీం, నజ్జు, మైనార్టీ మండల ప్రెసిడెంట్ మాజీద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ దామోదర్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రమణ, రాజేశ్వర్, రాజేందర్, గంగయ్య, పార్టీ కార్యకర్తలు మైనార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాలలో రహదారి భద్రతపై అవగాహన సదస్సు

**సూర్య.బీర్కూర్**




జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలను పురస్కరించుకొని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన సదస్సును నిర్వహించారు. వాహనాల తనిఖీ అధికారి ఉదయ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రహదారి భద్రతకు ప్రచారకర్తగా మారాలని సూచించారు. విద్యార్థుల కుటుంబ సభ్యులకు ప్రాథమిక రహదారి భద్రత నియమాలపై అవగాహన కల్పించ డం ఎంతో ముఖ్యమని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారి ప్రాణాలను కాపాడడంలో గోల్డెన్ అవర్ అత్యంత కీలకమని ఆయన వివరించారు. రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేసినవారికి ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తుందని, విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని ఆయన తెలిపారు. అనంతరం రహదారి భద్రతపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంఈఓ వెంకన్న, ఉపాధ్యాయులు శివరాం, క్యాకయ్య, సోమేశ్వర్, విద్యాసాగర్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా గంగమ్మ పండుగ

**సూర్య.బీర్కూర్**



బీర్కూరు గ్రామంలో గంగమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. బోయ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి మహిళలు బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్లి గంగమ్మ తల్లికి సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి పాడిపంటలు బాగా పండాలని గంగమ్మ తల్లిని వేడుకున్నారు. అనంతరం ఇటీవల ఎన్నికైన గ్రామ సర్పంచ్ ధర్మతేజను బోయి సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోయ సంఘం అధ్యక్షుడు పీరయ్య, పోచబోయి, చిన్న పీరయ్య, నర్ర గంగారం, సాయిలు, రమేష్, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య మోర్తాడ్**



ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా బలమైన ఆయుధమని, అర్హులైన ప్రతీ ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, తహసీల్దార్ కృష్ణ అన్నారు. జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మోర్తాడ్ లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. పలు పాఠశాలలో వ్యాసరచన, ముగ్గుల పోటీలు, నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. పాఠశాలలో విద్యార్థుల చేత, గ్రామ వీదుల్లో యువకుల చేత ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతీ ఎన్నికలల్లో విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నాట్లు తహసిల్దార్ కృష్ణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మేరు సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న నగర ఎమ్మెల్యే

**సూర్య ఇందూర్**

మేరు సంఘం నిజామాబాద్ జిల్లా, నగర అను బంధ సంస్థల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం నిజామాబాద్ నగరంలో ని మేరు సంఘంలో ఘనంగా నిర్వహించబ డింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇందూరు అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరై నూతనంగా ఎన్నికైన జిల్లా, నగర అనుబంధ సంస్థల కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మేరు సంఘం సామాజిక సేవ, ఐక్యత మరియు అభివృద్ధి దిశగా నిరంతరం కృషి చేస్తోందని ప్రశంసించారు. సంఘాలు ప్రజల మధ్య



సమన్వయం పెంచుతూ, యువతను నాయకత్వం వైపు ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తున్నా యని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడంలో సంఘాల సహకా రం ఎంతో అవసరమని పేర్కొన్నారు. మేరు సంఘం జిల్లా అధ్యక్షులు సోమ హన్మంత్ రావు , నగర అధ్యక్షులు వెన్ను దేవానంద్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా, నూతన కార్యవర్గ సభ్యులు ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. సంఘం భవిష్యత్తులో మరింత బలోపే తమై, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే గారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం జిల్లా, నగర మరియు అనుబంధ సంస్థల నాయకులు, ఆలయ కమిటీ, ట్రైలర్ కమిటీ సభ్యులు,సీనియర్ సభ్యులు, యువజన విభాగ ప్రతినిధులు, నాయకులు మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రభుత్వ ఆర్ట్స్ డ్ సైన్స్ కళాశాలలో రెండు రోజుల జాతీయ సెమినార్

**సూర్య కామారెడ్డి టౌన్**

స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ డ్ సైన్స్ కళాశాల (అటానమస్) వేదికగా ఫిబ్రవరి 27, 28 తేదీలలో "జాతీయ విద్యావిధానం (NEP) 2020: భారతీయ విద్యలో ఒక పరివర్తనాత్మక మార్పు" అనే అంశంపై రెండు రోజుల జాతీయ స్థాయి సెమినార్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే. విజయ్ కుమార్ తెలిపారు. పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగనుంది.నిన్న జరిగిన ఒక కార్యక్రమంలో సి సి ఇ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజేందర్ సింగ్, ప్రొఫెసర్ బాలభాస్కర్, పి ఎం ఉషా ప్రాజెక్ట్ ఆఫీసర్ డా!! సౌందర్య జోసెఫ్ సెమినార్ బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత విద్యా వ్యవస్థలో సరికొత్త



విప్లవానికి నాంది పలికిన ఎన్ఈపీ-2020 ప్రాముఖ్యతను వివరించడమే ఈ సెమినార్ లక్ష్యమని పేర్కొన్నారు. విద్యావిధానం అమలులో ఎదురయ్యే సవాళ్లు, భవిష్యత్తులో విద్యార్థులకు లభించే ఉపాధి అవకాశాలపై ఈ రెండు రోజులు లోతైన చర్చలు జరుగుతాయని వెల్లడించారు. వివిధ కళాశాలల్లో పనిచేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు పత్ర సమర్పణ చేస్తారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రతిష్టాత్మక విద్యాసంస్థల నుండి ప్రముఖ విద్యావేత్తలు హాజరై ప్రసంగిస్తారు. పరిశోధనా పత్రాలు: ఆసక్తి గల అధ్యాపకులు, పరిశోధకులు మరియు విద్యార్థులు తమ పరిశోధనా పత్రాలను (Research Papers) సమర్పించవచ్చు.

**ఉపాధిపై చర్చ**: నూతన విద్యా విధానం ద్వారా విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధి మరియు మారుతున్న ఉద్యోగ అవకాశాలపై ప్రత్యేక సెషన్లు ఉంటాయి. ఈ మేధోమథన కార్యక్రమంలో వివిధ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రిన్సిపల్ కోరారు. రిజిస్ట్రేషన్ మరియు ఇతర పూర్తి వివరాల కోసం పొలిటికల్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ కే. కిష్టయ్యను లేదా కళాశాల కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది

**-జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్**

**సూర్య- బిక్కనూర్**



ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని రామేశ్వర్ పల్లిలో ఓటు హ క్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తామని ప్రజా ప్రతినిధు లు, గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మన దేశ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును మించిన ఆయుధం మరొకటి లేదని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటును వినియోగిం చుకొని ప్రజాస్వామ్య పరిరక్షణకు తోడ్పాటు అందించాలన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి, గ్రామ సర్పంచ్ చేపూరి రాణి రాజు, ఉప సర్పంచ్ వినోద్ గౌడ్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మద్ది సూర్యకా ంత్ రెడ్డి, మాజీ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ రెడ్డి, వార్డు సభ్యులు మద్ది కృష్ణారెడ్డి, తేలు భవాని, జిపిఓ సంతోష్, గ్రామపంచాయతీ కార్యనిర్వాహణా ధికారి శ్యామ్, పాఠశాల ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, ఐకెపి సిబ్బంది ఉన్నారు.

## గోదావరి నదికి భక్తుల తాకిడి

**సూర్య రెంజల్**



మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమ గోదావరి నదికి భక్తులు తాకిడి ఏర్పడింది. శుక్రవారం వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు జిల్లాలోని నలుమూలల నుండి మరియు మహారాష్ట్ర నుండి భారీ ఎత్తున తరలివచ్చి నదిలో స్నానాలు ఆచరించి పూజ కార్యక్రమాలను నిర్వహించారు. నది ప్రాంతంలో పిండి వంటలను చేసుకొని, నదిలో తేప్పలను వదిలి మొక్కులను చెల్లించుకున్నారు. గోదావరి నది ఒడ్డున గల శివాలయంలో పూజ కార్యక్రమాలను నిర్వహించారు. భక్తుల సౌకర్యం మేరకు గోదావరి నది ఆలయ కమిటీ సభ్యులు సౌకర్యాలను ఏర్పాటు చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి ఎంపీడీవో శివ కృష్ణ

**సూర్య నిజాంసాగర్**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా చేసి త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో శివ కృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో నలుగురు లబ్ధిదా రుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కొబ్బరి కాయలు కొట్టి ఆయన ప్రారంభించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం నాణ్యతగా చేసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు గ్రామ సర్పంచ్ బొజ్జ అంజ య్య, ఏపీవో శివకుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పండరి, కొత్త కాపు మోహన్ రెడ్డి, బాన్సువాడ రాంరెడ్డి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు బాన్సువాడ గౌతమి, ఎరుకల యాదమ్మ, ఉప్పరి విట్టవ్వ, ఎర్రోళ్ల లావణ్య లతోపాటు గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాసరకు చేరుకున్న మహా పాదయాత్ర

**సూర్య- బిక్కనూర్**

సిద్దప్ప వరకవి రాష్ట్ర ప్రోగ్రాం ఆర్గనైజింగ్ సెక్రటరీ అనంతవరపు నాగరాజు ఆధ్వర్యంలో 150 మంది భక్తులు నిర్మల్ జిల్లా బాసర సరస్వతి అమ్మవారి దర్శనానికి ప్రారంభించిన పాదయాత్ర శుక్రవారం బాసరకు చేరుకుంది. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ లోక కళ్యాణార్థం ప్రతి సంవత్సరం వసంత పంచమి రోజు అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ పాదయాత్రలో భక్తులు భజనలు చేసుకుంటూ ఉత్సాహంగా చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ గంగాధర్, సంగారెడ్డి భక్తులు పాల్గొన్నారు




## నిర్భయంగా ఓటు వేద్దాం.. ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కామారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ , అదనపు కలెక్టర్లు విక్టర్ , మధుమోహన్ పాల్గొని జిల్లా అధికారులు, కలెక్టరేట్ వివిధ విభాగాల సిబ్బందితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు.

**ఓటరు ప్రతిజ్ఞ:**

భారతదేశ పౌరులమైన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను కాపాడుతూ, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల పవిత్రతను నిలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు లోనుకాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయ ంగా ఓటు హక్కును వినియోగిస్తామని ఇందు మూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నా ము. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు కలెక్టరేట్ సిబ్బందిపాల్గొన్నారు.

## సామూహిక అక్షరాభ్యాసం

**సూర్య,భీమ్‌గల్**



భీమ్?గల్ పట్టణంలో శ్రీ సరస్వతి విద్యామందిర్ ఉన్నత పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మరియు పరిసర గ్రామాలలోని ప్రజలు తమ పిల్లలను తీసుకొని వచ్చి అక్షరా భ్యాసం చేయించుకున్నారు. ఇట్టి అక్షరాభ్యాస కార్యక్రమాన్ని పురోహితులు శ్రీ నంబి శౌరి బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతీ ఆలయము నుండి పాఠశాల తెప్పించిన కుంకుమ మరియు సరస్వతీ మాత ఫోటోను తల్లిదండ్రులకు అందజేసి 100 మంది చిన్నారు లకు సామూహికంగా అక్షరాభ్యాసం చేయించి ఆశీస్సులు అందజేశారు. పాఠశాల అధ్యక్షులు డాక్టర్ జి బసంత్ రెడ్డి మాట్లాడుతూ వసంత పంచమి రోజు అక్షరాభ్యాసం చేయించుకున్న చిన్నారులు భవిష్యత్తులో మంచి స్థానంలో స్థిరపడతారని, దేశానికి ఉపయోగపడే పౌరులుగా తయారవు తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వి. శంకర్, కార్యదర్శి జి నర్సయ్య, సంయుక్త కార్యదర్శి పి మనోహర్, కమిటీ సభ్యులు నీల రవి, ప్రధానాచార్యులు రాస రవికుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి నర్సారెడ్డి, అకడమిక్ ఇంచార్జ్ పి సాయి చరణ్ ఉపాధ్యాయ బృందం, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## యువత ఆదర్శంగా వుండాలి

**సూర్య మోర్తాడ్**



జాతీయ నాయకులను ఆదర్శంగా తీసుకొని, యువత ముందుకు నడువాలని, మోర్తాడ్ సర్పంచ్ భోగ ఆనంద్ పిలుపునిచ్చారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని,మోర్తాడ్ మండల కేంద్రంలో ని బద్దం వాడలో గల సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, స్వా తంత్ర పోరాటంలో ఎందరో మహనీయులు ఊపిరి ఆగేవరకు ముందుండి ఉద్యమం నడిపించారని, అలాంటి నేతల వల్లే మనం ఈ రోజు స్వేచ్ఛగా జీవిస్తున్నామని అన్నారు. దేశ సంక్షేమం కోసం, దేశ భవిష్యత్తు కోసం, యువత పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బద్దం వాడ సంఘ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.ల

## పర్యావరణం కాపాడేందుకు ప్రతి ఒక్కరు మొక్కలను పెంచాలి

**-తహసీన్ షరీఫ్**

**సూర్య,లింగంపేట్**



పర్యావరణం కాపాడేందుకు ప్రతి ఒక్కరు మొక్కలను పెంచి వాటికి నీళ్లు పోసి బ్రతికించాలని నల్లమ డుగు గ్రామ సర్పంచ్ తహసీన్ షరీఫ్ అన్నారు.శుక్రవారం లింగం పేట్ మండలంలోని నల్లమడుగు గ్రామంలోని వాటర్ డే పురస్కరించుకొని ప్రాథమిక పాఠశాల ఆవర్ణలో మొక్కలకు నీళ్లు పోశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ స్థాయి ఉద్యోగులు ప్రతి శుక్రవారం పాఠశాలల వద్ద పెట్టిన మొక్కలకు నీళ్లు పోసే పద్ధతిని అలవర్చు కొని మొక్కలను దక్కించి పర్యావరణం కాపాడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంజనేయులు,వార్డ్ సభ్యులు కొండ రాజులు,డీలర్ నారాయణ,ఉపాధ్యాయులు తదితరులున్నారు.

# రాష్ట్ర స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ బాల బాలికల ఛాంపియన్ నిజామాబాద్ జిల్లా జట్లు

**సూర్య కమ్మర్ పల్లి**

ఈనెల 21 నుండి 23 వరకు జడ్పిహెచస్ కమ్మర్పల్లి (మినీ స్టేడియం) కమ్మర్పల్లి లో జరిగిన 69వ స్కూల్ గేమ్స్ రాష్ట్ర సాఫ్ట్ బాల్ అండర్ 17 బాల బాలికల పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమ్మర్పల్లి ఏఎంసీ చైర్మన్ పాలేపు నర్సయ్య విచ్చేసి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఓటమి గెలుపులు సమానమని ఓడినవారు కుంగిపోకుండా గెలిచినవారు పొంగి పోకుండా క్రీడాకారులు ముందుకు సాగాలని కమ్మర్పల్లి లో ఈ క్రీడలు నిర్వహించడం చాలా సంతోష దాయకమని మునుముందు జాతీయ క్రీడలని నిర్వహిస్తామని అందుకు మా సంపూర్ణ సహకారం ఉంటుందని ఆయన అన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ ఎన్ వి హనుమంత్ రెడ్డి విచ్చేసి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడు తూ ఆత్మవిశ్వాసంతోని ఆడాలి నెగిటివ్ థాట్స్



ఉండకుండా మంచి ఆలోచనలతోనే ముందుకు వెళితే కచ్చితంగా విజయం వరిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సర్పంచ్ కొత్తపల్లి హారిక అశోక్, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి నాగమణి, ప్రధానోపాధ్యాయులు పి సాయన్న,ఎంపిడిఓ రాజా శ్రీనివాస్, మండల విద్యాధికారి ఆంధ్రయ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకేట రవి,ఎంపీడీవో రాజా శ్రీనివాస్, విడిసి అధ్యక్షులు భోగ రామస్వామి, స్టేట్ అబ్జర్వర్స్ నాగరాజు, వీరేశం, , జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ వి నాగభూషణం,సాఫ్ట్బాల్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి ఎం సుజాత, చిప్ప నవీన్, వ్యాయమ ఉపాధ్యాయులు రమేష్ ,స్వప్న ,దేవ సుకన్య, వీణ, జోష్ణ, నరేష్, హెచ్ అనికేత్, ప్రీతి,సీనియర్ వాలీబాల్ క్రీడాకారుడు విక్రమ్, సీనియర్ సాఫ్ట్ బాల్ క్రీడాకారుడు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

**విజేతలు:**

బాలుర విభాగంలో ప్రథమ స్థానం నిజామాబాద్, ద్వితీయ స్థానం వరంగల్, తృతీయ స్థానం అదిలాబాద్.బాలికల విభాగంలో ప్రథమ స్థానం నిజామాబాద్, ద్వితీయ స్థానం మెదక్, తృతీయ స్థానం మహబూబ్నగర్. జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి నాగమణి మాట్లాడుతూ ఈ టోర్నీ లో ఎంపికైన క్రీడాకారులు ఫిబ్రవరి 4 నుండి 9 వరకు ఛత్తీస్గడ్ రాష్ట్రం బిలాస్పూర్ లో జరిగే 69 వ జాతీయ స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొంటారని అన్నారు.

# ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు మల్లికార్జున్

**సూర్య నిజాంసాగర్**

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ అన్నారు. శుక్రవారం జుక్కల్ నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకున్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.జుక్కల్ నియోజకవర్గం పరిధిలో గల నిజాంసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి అధికారులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కామారెడ్డి డిసిసి అధ్యక్షులు మల్లికార్జున్ మాట్లాడుతూ ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఓటు హక్కు అనేది



ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక వజ్రాయుధం లాంటిది అనిపేర్కొన్నారు.భారతదేశ పౌరుడిగా బాధ్యతను గుర్తిస్తూ, కులం, మతం, వర్గం, భాష అనే తేడాలు లేకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా తమకు నచ్చిన వ్యక్తికి ఓటు వేయాలని సూచించారు. నేటి బాలలే రేపటి పౌరులు అని అన్నారు. ఓటు హక్కు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం వసంత పంచమి సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సరస్వతి దేవి విగ్రహానికి ఆయన పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో నిర్మాణంలో ఉన్న టాయిలెట్స్ బ్లాక్ ఇంకా పూర్తి కాకపోవడాన్ని గమనించిన ఆయన సంబంధిత అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లారు. విద్యార్థుల సౌకర్యార్థం అసంపూర్తిగా ఉన్న టాయిలెట్స్ బ్లాక్?ను తక్షణమే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సాయి భుజంగ రావు, ఎంపీడీవో శివ కృష్ణ, ఎంఈఓ తిరుపతిరెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయిలు, ఏపీవో శివ కుమార్, పాఠశాల ప్రధానోపాయులు వెంకటేశం, గ్రామపంచాయతీ కార్యదర్శి భీమ్ రావు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన సర్పంచ్

**సూర్య రెంజల్**



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలైన ఆడబిడ్డలకు ఆర్థికంగా ఆదుకునేందుకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందించడం హర్షనీయమని సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షురాలు, సర్పంచ్ లచ్చువార్ సుహాసిని నితిన్ అన్నారు. రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామానికి చెందిన లబ్ధిదారు లకు కళ్యాణ లక్ష్మి చెక్కులను శుక్రవారం అందజేసినట్లు సర్పంచ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదలైన ఆడబిడ్డలకు ఆర్థికంగా అండగా ఉండేందుకై వారి కుటుంబాలకు భరోసాగా నిలుస్తూ షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి ద్వారా ఒక్క లక్ష 116 అందిం చడం జరుగుతుందని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ చేయడం జరిగిందన్నారు, ప్రభుత్వ ముఖ్య సలహాదారులు, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆశీస్సులతో గ్రామాన్ని మరింత అభివృద్ధి బాటలో నడిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జావీదొద్దీన్, కార్యదర్శి మెహబూబ్ అలీ, వార్డు సభ్యులు లచ్చ వార్ నితిన్, అనిల్, గంగాధర్,సాయమ్మ, మాజీ డైరెక్టర్ సాయిలు, గ్రామస్తులు కంటం గంగారం, జాడి సాయిలు దేవీలాల్, ఎర్రన్న, కృష్ణ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు

**సూర్య-నవీపేట్**



మండల కేంద్రంలో గల తాహసిల్దార్ కార్యాలయం ఆవరణలో తాహసిల్దార్ వెంకటరమణ రెవెన్యూ సిబ్బందితో కలిసి శుక్రవారం 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి. ప్రతి ఓటరు తమ ప్రాథమిక హక్కు అయినా ఓటును నిజాయితీగా వేయాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహిస్తామని గుర్తు చేశారు. 2011 నుంచి భారత ఎన్నికల సంఘం వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ వేడుకలను జరుపుకుంటామని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోవడాన్ని ప్రోత్సహించడం, ఓటు హక్కు పై అవగాహన కల్పించడం దీని ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని, సక్రమంగా సద్వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నయాబ్ తాహసిల్దార్ రంజిత్ కుమార్, ఆర? సాయిలు తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్కొండలో ఘనంగా వసంత పంచమి అక్షరభ్యాస కార్యక్రమం

**సూర్య బాల్కొండ**



పవిత్ర వసంత పంచమి పురస్కరి ంచుకొని బాల్కొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర హైస్కూల్లో శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రులు తమ చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల ఉన్నతికి అక్షరాభ్యాసం చేపట్టడానికి వసంత పంచమి కీలకమైన రోజు కావడంతో విద్యార్థులు తమ చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని కన్నుల పండుగ జరుపుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ కే రామలక్ష్మి , శ్రీ వెంకటేశ్వర హైస్కూల్ హెడ్ మాస్టర్ కే సుబ్బారెడ్డి, మదర్ తెరిసా హై స్కూల్ కె నరసింహారెడ్డి పురహితులు కృష్ణ పంతులు పాఠశాలలోని సరస్వతి అమ్మవారి చెంతన విద్యార్థులకు ఓనమాలు దిద్దించారు. తల్లిదండ్రులు తమ పిల్లల అక్షరాభ్యాసం ను పురస్కరించుకొని సరస్వతి అమ్మవారికి ఓడిబియ్యం సమర్పించారు. అనంతరం విద్యార్థులకు ప్రసాదాన్ని, పులిహోరను, ఉచితంగా నోటుబుక్కులను, పెన్నులను అందించారు.

# ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**సూర్య-నవీపేట్**



మండల కేంద్రంలో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వివేకానంద యూత్ మండల అధ్యక్షులు సాయితేజ మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ నేతాజీ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. భారత స్వతంత్ర పోరాటంలో నేతాజీ ధైర్యం, త్యాగాలను కొనియాడారు. జయంతి ఉండి వర్ధంతి లేని పోరాటయోధుడని అన్నారు. ఈ కార్యక్రమంలో రాకేష్, ఆకారం రమేష్, ప్రశాంత్ గౌడ్, ముస్తాక్, రాజాశేఖర్, వీరేందర్, ప్రణీత్, శేఖర్, వినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అట్టల పంపిణీ..

**సూర్య-నవీపేట్**



పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరుతూ వసంత పంచమి సందర్భంగా శుక్రవారం జన్నేపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్థానిక సర్పంచ్ ముడుసు గంగాధర్ ఉపసర్పంచ్ వీరేందర్ రావు తో కలిసి పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గంగాధర్ మాట్లాడుతూ. విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, పరీక్షలకు సిద్ధం చేసేందుకే ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. రానున్న పదవ తరగతి పరీక్షలలో పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి గుర్తింపు తీసుకురావాలని కోరినారు. ఈ కార్యక్రమంలో మచ్చెందర్ ప్రదీప్ గరీబ్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా వసంతపంచమి వేడుకలు

**సూర్య బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సరస్వతి దేవి పూజలు చేసి 2026 -2027వ విద్యాసంవత్సరానికి గాను నూతన అడ్మిషన్లనుస్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టరు విగ్నేశ్వర్, ఆకుల లక్ష్మణ్, ప్రిన్సిపాల్ విజయకర్తన్, పాఠశాల పర్యవేక్షకుడు బి. రాజేందర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

